మన భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శనివారం 26 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

కళలకు వన్నె తెచ్చిన మహనీయుడు ఎస్పీ బాలు

-మనం వికాస వేదిక ఆధ్వర్యంలో ఘనంగా ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం ఆరవ వర్ధంతి

- జూనియర్ బాలు వేషాదరణలో యామ ప్రభాకర్, దుర్యోధన వేషధారణలో సకినాల కృష్ణ

భానుపురి /సూర్యాపేట టౌన్

తెలుగు కళలకు ప్రపంచ వ్యాప్తంగా వన్నె తెచ్చిన మహనీయుడు గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం (బాలు) అని ప్రముఖ వ్యాపారవేత్త మీలా మహదేవ్, జిల్లా సహకార అధికారి కనిగిరి శ్రీ రామ్ లు అన్నారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఓ బ్యాంకెట్ హాల్ లో మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం 6వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు పాటలు ప్రపంచవ్యాప్తంగా వినిపించిన గొప్ప గాయకుడు బాలసుబ్రమణ్యం అన్నారు. తెలుగులోనే కాకుండా తమిళం పుట్టింది మలయాళంలో అనేక పాటలను ఆయనపాడి నిర్మించాలని గుర్తు చేశారు. అలాంటి మహా గాయకుడు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బాలు వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రతీ ఏటా ఘనంగా నిర్వహిస్తున్న మనం వికాస్ వేదికను వారు అభినందించారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లా సహకార అధికారి కనిగిరి శ్రీరామ్, ప్రముఖ గాయకులు మధుబాపు శాస్త్రి, శ్రీదేవి బాలసుబ్రమణ్యం పాటల సంగీత విభావరి అలరించింది. అనంతరం ముఖ్య అతిథి జిల్లా సహకార అధికారి కనీగిరి శ్రీరామ్ తో పాటు గాయకుడు మధుబాపు, శ్రీదేవి లను మనం వికాస్ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సందర్భంగా వ్యాపార వేత్త యమా ప్రభాకర్ జూనియర్ బాల సుబ్రహ్మణ్యం వేషధారణ, సకినాల కృష్ణ దుర్యోధనుడి వేష ధారణలో సభికులను అలరించారు. మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మనం వికాస వేదిక సభ్యులు డిఎస్ వి శర్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ఇరిగి కోటేశ్వరి, జె. శశిధర్, అప్పం శ్రీనివాస్, యమా ప్రభాకర్, సకినాల కృష్ణ, తోట శ్యామ్, గుండా రమేష్,గండూరి శంకర్, గాలి శ్రీనివాస్, బోనగిరి భాస్కర్, మనం వికాస వేదిక సభ్యులు అంజన్ ప్రసాద్, చిట్టిపాక వీరయ్య, కర్ర వీరారెడ్డి, మన్సూర్అలీ, రాజశేఖర్, కవులు, గాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

తరతరాలకు స్ఫూర్తి-వందేమాతరం కీర్తి

భానుపురి /సూర్యాపేట టౌన్

భారత స్వాతంత్ర సంగ్రామంలో దేశభక్తులకు స్ఫూర్తిని, ప్రేరణను రగిలించి, ప్రధాన రణన్నినాదంగా, వందేమాతర గేయం బంకించంద్ర చటర్జీచే రచించబడి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులను దేశభక్తిని, జాతీయ సమైక్యతను పెంపొందించా లని సద్దుదేశంతో దేశవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో విడివిడిగా 1500 మంది విద్యార్థులతో నమామి భారతం వందేమాతర సామూహిక గానం కార్యక్రమాన్ని చందన కళాశాలలో, శ్రీ సరస్వతీ విద్యా నిలయంలో, సిటీ టాలెంట్ స్కూల్లో నిర్వహించారు. కార్యక్రమం నిర్వాహకులుగా ఆయా విద్యాలయాలలో నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్, గట్ల సోమయ్య, కే మధుసూదన్ రెడ్డి, యానాల వెంకటరెడ్డి, దశరథ, కుమారస్వామి, కవిత తదితర అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్యాపేట లో జూనియర్ బాల సుబ్రహ్మణ్యం

భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జూనియర్ బాల సుబ్రహ్మణ్యం ప్రత్యక్షమయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాన గ0ధ్వరువుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 6 వ వర్ధంతి వేడుక మనం వికాస వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ప్రోగ్రాంలో సూర్యాపేట కు చెందిన సుమన్ మెడికల్ అదినేత యమా ప్రభాకర్ జూనియర్ బాల సుబ్రహ్మణ్యం గా తన

వేషధారణ సంగీత ప్రియులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భముగా శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అభినందనలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు చురుగ్గా పాల్గొని అత్యధిక సంఖ్యలో పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి కోరారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ భవ్య తో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సంద ర్భంగా శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను యువజన కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకో వాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ ప్రార ంభం నుంచి పోలింగ్ వరకు ప్రతి దశలో అప్రమ త్తంగా ఉంటూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడి ఓటును నమోదు చేయించేలా క్షేత్రస్థాయిలో విస్తృ తంగా పనిచేయాలని అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగు లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టి నియా మకాలు కొనసాగిస్తోందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మళ్లీ గెలిచేందుకు బీఆర్ఎస్ పార్టీ అడ్డగోలు హామీలతో పట్టభద్రులను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందని, అయితే పట్టభ ద్రులు గత పాలనను దృష్టిలో ఉంచుకుని తగిన సమా ధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపా ందించుకుని ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి పట్టభద్రుడి వరకు యువజన కాంగ్రెస్ శ్రేణులు చేరుకోవాలని శివ చరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ఎన్నికల వరకు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్‌పార్టీ అభ్య ర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ శ్రేణు లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్య క్రమంలో యువజన కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గూడూరు నిఖి ల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మాధవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, టిపిసిసి సెక్రటరీ నవీన్ ఆచారి, శక్తి సూపర్ షీ కొత్త విద్య రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య రెడ్డి, కందుకూరి అంబేద్కర్, నియోజకవర్గాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ ఫార్మసిస్టు డే

భానుపురి/సూర్యాపేట టౌన్

వరల్డ్ ఫార్మా ఫార్మసిస్టు డే సందర్భంగా శుక్రవారం ఫార్మసిస్టులకు సన్మాన కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట వారిచే లయన్ సర్వీస్ సెంటర్ లో యాద కిరణ్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉన్నటువంటి 12 మంది ఫార్మసిస్టులను ఘనంగా సన్మానించడం జరిగింది. పట్టణ డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ , డాక్టర్ గుండా సతీష్ , డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ నీలమ్మ ,డాక్టర్ రషీద్ , యామా నవీన్, స్వాతి, సమత , మహేష్ ,వినోద్, సీనియర్ ఫార్మసిస్టు నటరాజ్ లను శాలువా మొమెంటరీతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుడిపూడి వెంకటేశ్వరరావు, మిరియాల సుధాకర్ , సెక్రెటరీ కృష్ణ , ట్రెజరర్ మిర్యాల వెంకటేశ్వర్లు , వైస్ ప్రెసిడెంట్ గుండా లక్ష్మయ్య, జాయింట్ సెక్రెటరీ బెజగం ఫణి కుమార్, గోపారపు రాజు, బోనగిరి విజయ్, హరి, బాల్తు శ్రీను, కొండా సంతోష్, వీర్లపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ కారిడార్ కు అడ్డుపడుతున్న కుట్రదారులను ఎండగట్టండి

భానుపురి/సూర్యాపేట టౌన్

అవాంతరాలను అధిగమించి,ఉద్యమాలను తీవ్రతరం చేసి సూర్యాపేట జిల్లా కేంద్రానికి బుల్లెట్ రైలు సాధిస్తామని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. బుల్లెట్ రైలు సాధన కోసం జరుగుతున్న నిరాహార దీక్షలో నేడు 43వ రోజు సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే శంషాబాద్ టు చెన్నై వయా చౌటుప్పల్, చిట్యాల, నకిరేకల్,సూర్యాపేట,కోదాడ, జగ్గయ్యపేట, అమరావతి మీదుగా నేషనల్ హైవే 65 కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ కారిడార్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. స్వార్థపరులైన కొంతమంది రాజకీయ వేత్తల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొనుట కొరకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ని రూట్ మార్చటం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. కుట్రలు కుతంత్రాలు ఎవరు ఎన్ని చేసినా అన్ని వర్గాల ప్రజల సహాయ సహకా రాలతో ఉద్యమాలను నిర్మిస్తామని, సూర్యాపేటకు బుల్లెట్ రైలు మార్గాన్ని సాధిస్తామని, అందుకు అడ్డు వచ్చే అభివృద్ధి నిరోధక శక్తులను ప్రజా కోర్టులో ముద్దాయిలుగా నిలబెడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా పాలకవర్గాలు కళ్ళు తెరిచి ముందుగా ప్రకటించిన విధంగానే రైల్వే కారిడార్ని కొనసా గించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఉద్యమాలు నిర్మించడం,త్యాగాలు చేయడం సూర్యా పేట జిల్లాకు కొత్త కాదని, ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడి బుల్లెట్ రైలు సాధిస్తామని ఆయన తెలియజేశారు.

సినీ పాటలు ఉన్నంతవరకు ఎస్పీ బాలసుబ్రమణ్యం ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు

భానుపురి /సూర్యాపేట

సినిమా రంగ పాటలు ఉన్నంతకాలం గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా ఉంటాడని మనమ్ వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్నేహానిలయంలో ఎస్పీ బాలసు బ్రహ్మ ణ్యం 6వ వర్ధంతిని పురస్కరించుకొని బొమ్మల నాగరాజు ఆధ్వర్యంలో వయోవృద్ధులకు పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. కొన్ని వేల పాటలను ఆలపించిన ఎస్పీ బాలసు బ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శం అన్నారు. కార్యక్ర మంలో 13వ వార్డు కౌన్సిలర్ భూ క్య కౌసల్య మహేష్, 29వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్, 40 వ వార్డు కౌన్సిలర్ కొణతశీ రా జేష్ రెడ్డి, నాయకులు రావుల జానయ్య చింతరాజు, అల్వా ల ఉపేందర్,వడ్డే సుధాకర్, కోమిరిశెట్టి రవి, రావుల రాజు,భాస్కర్,సంతు సంతోష్ పాల్గొన్నారు

పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు–అన్ని శాఖల సమన్వయం ఉత్సవ కమిటీలు, ప్రజల సహకారం అభినందనీయం

భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లాలో వినాయకచవితి నుండి ప్రారంభమైన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, గణేశ్ మండపాల ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ఠాపన, నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్రలు మరియు నిమజ్జన కార్యక్రమాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగిశాయని జిల్లా ఎస్పీ కె. నరసింహ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని అన్నారు. జిల్లా పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల సమన్వయంతో ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విధుల్లో పాల్గొని శోభా యాత్రలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యేలా కృషి చేశారని అన్నారు.

-ప్రతి గణేశ్ మండపంపై ప్రత్యేక పర్యవేక్షణ.

గణేశ్ చవితి నుంచి జిల్లాలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భద్రత కల్పించిందని ఎస్పీ తెలిపారు. ప్రతి మండపాన్ని ఆన్‌లైన్ జియో–ట్యాగింగ్ చేసి పోలీస్ పర్యవేక్షణలోకి తీసుకురావడం జరిగిందన్నారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతా పరిస్థితులను పర్యవేక్షించడం జరిగిందని, ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ప్రతిరోజూ రెండు నుంచి మూడు విడతల్లో మండపాలను సందర్శించి నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ భద్రత కల్పించారని తెలిపారు.

-ముందస్తు అవగాహన కార్యక్రమాలతో సత్ఫలితాలు..

గణేశ్ ఉత్సవాలు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులకు పోలీస్ శాఖ ముందస్తుగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించిందని ఎస్పీ తెలిపారు. అన్ని మతాల వారు పరస్పర గౌరవం, సామరస్యంతో ఉత్సవాలు నిర్వహించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. శోభాయాత్రలు, నిమజ్జన సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు, భద్రత, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందించామని తెలిపారు.

-డీజేలకు దూరంగా.. సాంప్రదాయ పద్ధతిలో ఉత్సవాలు..

డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్‌ల వల్ల కలిగే ప్రమాదాలు, ప్రజలకు కలిగే అసౌకర్యం మరియు ప్రాణనష్టానికి దారితీసే పరిస్థితులపై ఉత్సవ కమిటీలు, యువతకు పోలీస్ శాఖ అవగాహన కల్పించిందని ఎస్పీ తెలిపారు. పోలీసుల సూచనలను ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు, యువత స్వచ్ఛందంగా పాటించి డీజేలకు దూరంగా ఉండి సాంప్రదాయ పద్ధతిలో గణేశ్ ఉత్సవాలు, శోభాయాత్రలు నిర్వహించడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు.

-శోభాయాత్రలు, నిమజ్జనాల సమయంలో పటిష్టమైన బందోబస్తు..

జిల్లాలోని ప్రధాన పట్టణాలు, గ్రామాల్లో నిర్వహించిన గణేశ్ శోభాయాత్రలు మరియు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిందని ఎస్పీ తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో ముందస్తుగా అవసరమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, క్రేన్ల ఏర్పాటు, లైటింగ్ తదితర అంశాలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పర్యవేక్షించినట్లు తెలిపారు.

-ప్రజల సహకారం అభినందనీయం..

గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా ముగించడంలో జిల్లా ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు, వాహనదారులు, యువత అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారం ఎంతో విలువైనదని అన్నారు. అదేవిధంగా జిల్లా యంత్రాంగం, వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, విద్యుత్, వైద్య, అగ్నిమాపక ఇతర శాఖల అధికారులు అందించిన సమన్వయం, సహకారానికి జిల్లా పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు."గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, శోభా యాత్రలు నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రజల సహకారంతోనే ఇలాంటి పెద్దఎత్తున జరిగే కార్యక్రమాలను ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించగలుగుతున్నాం. భవిష్యత్తులో కూడా ప్రజలు ఇదే విధంగా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పి కోరారు.

ఘనంగా అమరవాది శ్రావణ్ జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.

భానుపురి /సూర్యాపేట టౌన్

తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్ జన్మదిన వేడుకలను శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అమరవాది శ్రావణ్ కు శాలువాకప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. అమరవాది శ్రవణ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజ సేవలో సైతం ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తమకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి అమరవాది శ్రావణ్ కృతజ్ఞతలు తెలిపారు.

బాలు జీవితం అజరామరం

భానుపురి/సూర్యాపేట టౌన్

సినిజగత్తు ఉన్నన్ని రోజులు గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గాత్రం అజరామరం గా ఉంటుందని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. ఎస్పీ బాలు వర్ధంతి సందర్భముగా సూర్యాపేట లో ఏర్పాటు వర్ధంతి కార్య క్రమంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.